క్లుప్తంగా

మొబైల్ సైన్స్‌తో ప్రయోగాత్మక విద్య



మహబూబాబాద్ అర్బన్: మొబైల్ సైన్స్‌తో విద్యార్థుల ప్రయోగాత్మకమైన అభ్యాసాన్ని పెంపొందించేలా ప్రోత్సహించడం ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని డీఈఓ పి.రామారావు అన్నారు. జిల్లా కేంద్రంలోని అనంతరం తెలంగాణ సాంఘిక సంక్షేమ బీఫార్మసీ గురుకుల కళాశాలలో మొబైల్ సైన్స్ వాహనం మంగళవారం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా డీఈఓ సందర్శించి మాట్లాడారు. పర్యావరణం, వర్ధమాన శాస్త్రవేత్తలు, పర్యావరణవేత్తలను పెంపొందించడానికి, సృజనాత్మక మార్గాలను రూపొందించడానికి మొబైల్ సైన్స్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వాసంతి, సైన్స్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎంపీడీఓగా బాధ్యతల స్వీకరణ



డోర్నకల్: డోర్నకల్ ఎంపీడీఓగా నియమితులైన చలపతిరావు మంగళవారం ఎంపీడీఓ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎంపీడీఓగా విధులు నిర్వహించిన అపర్ణ గంగారం మండలానికి బదిలీ కాగా బయ్యారం ఎంపీడీఓ విధులు నిర్వహిస్తున్న చలపతిరావు డోర్నకల్ ఎంపీడీఓ నియమితులయ్యారు. చలపతిరావు గతంలో ఇక్కడ ఈఓపీఆర్‌డీగా, ఇన్‌చార్జ్ ఎంపీడీఓగా విధులు నిర్వహించారు.

పార్టీలకతీతంగా ప్రభుత్వ పథకాలు ఇవ్వాలి



గార్ల: బీసీబంధు, దళితబంధు, గృహలక్ష్మి పథకాల ఎంపికలో అధికార పార్టీ నాయకులకే కాకుండా, పార్టీలకు అతీతంగా అర్హులందరికీ ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి కృష్ణగౌడ్ సంబంధిత జిల్లా అధికారులను డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో ఎంపీటీసీ మాలోత్ వెంకట్‌లాల్, గుండా వెంకటరెడ్డి, శంషాద్‌బేగం, సుందర్, కుమార్‌గౌడ్, శ్రీనివాస్, రవి, తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీ ట్రస్ట్ చైర్మన్‌ను కలిసిన నాయకులు



పెద్దవంగర: ఆరోగ్యశ్రీ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ నెమరుగొమ్ముల సుధాకర్‌రావును ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు చిలుక భిక్షపతి బీఆర్‌ఎస్ మండల నాయకులతో వెళ్లి మంగళవారం కలిశారు. ఇటీవల చైర్మన్‌గా నియమితులైన డాక్టర్ సుధాకర్‌రావు మొదటిసారి మండలంలోని వడ్డెకొత్తపల్లి స్వగ్రామానికి వచ్చారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు చెరుకు యాకయ్య, నాయకులు అంజయ్య, భిక్షం, వెంకటయ్య, జంపయ్య, యాకయ్య పాల్గొన్నారు.

వంద పడకల ఆస్పత్రిగా అప్‌గ్రేడ్ చేయాలి



గార్ల: గార్ల సీహెచ్‌సీ 30పడకల ఆస్పత్రిని 100పడకల ఆస్పత్రిగా అప్‌గ్రేడ్ చేయాలని కోరుతూ పీవైఎల్ ఆధ్వర్యంలో ఆస్పత్రి ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి పీవైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టు చైతన్య మాట్లాడారు. గర్భిణుల వైద్యం కోసం ఆస్పత్రిలో మహిళా గైనకాలజిస్ట్ డాక్టర్‌ను నియమించాలని, వర్షాకాలంలో సీజనల్ వ్యాధులను అరికట్టేందుకు గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఆస్పత్రిలో 24గంటలు వైద్యులు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని సంబంధిత జిల్లా అధికారులకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పీవైఎల్ జిల్లా ఉపాధ్యక్షుడు గౌని భద్రయ్య, సహాయ కార్యదర్శి ఇర్రి రవి, సర్పంచ్ కుసిని బాబూరావు, మహేష్‌కుమార్, విజయ్, ప్రసాద్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

తెలుగు భాషా ఔన్నత్యాన్ని కాపాడాలి



మహబూబాబాద్: రామమూర్తి చిత్రపటానికి పూలమాల వేస్తున్న శ్రీనివాస్‌రెడ్డి



దంతాలపల్లి: పెద్దముప్పారంలో నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు



చిన్నగూడూరు: మండల కేంద్రంలో..



కేసముద్రం: ఇనుగుర్తిలో..

మహబూబాబాద్: తెలుగు భాషా ఔన్నత్యాన్ని కాపాడడానికి ప్రభుత్వంతోపాటు సాహిత్య సాంస్కృతిక సంస్థలు కృషి చేయాలని శుభోదయం సాహిత్య సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థ అధ్యక్షుడు సంకెపల్లి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని బ్యాంక్ కాలనీలో సంస్థ కార్యాలయంలో ఆచార్య గిడుగు రామమూర్తి పంతులు జయంతిని పురస్కరించుకొని తెలుగు భాషా దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో లక్ష్మి, కాంతారావు, వీరస్వామి, కుమార స్వామి పాల్గొన్నారు.

కేసముద్రం: మండలంలోని నర్సింహులగూడెం జీపీలోగల ప్రాథమిక పాఠశాలలో పూల వర్ణమాలతో తెలుగు భాషా దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. కాంప్లెక్స్ హెచ్‌ఎం యాదగిరి, రమేష్, ప్రభాకర్ పాల్గొన్నారు. ఇనుగుర్తి మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయలలిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చిన్నగూడూరు: మండల కేంద్రంతో పాటు జయ్యారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవం, క్రీడా దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రెహమాన్, మధు, ఉపాధ్యాయులు శ్రీనివాస్, సతీష్, కిషన్, నవీన్, రేణుకాదేవి పాల్గొన్నారు.

దంతాలపల్లి: మండలంలోని పెద్దముప్పారం ఉన్నత పాఠశాలలో గిడుగు రామమూర్తి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం శ్రీనవాసమోహన్, ఉపాధ్యాయులు సూరం ఉపేందర్‌రెడ్డి, విజయ్‌కుమార్, నాగమల్లయ్య, పాల్గొన్నారు.

సబ్సిడీ గొర్రెలు అమ్మితే పీడీ యాక్ట్

● ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్



దంతాలపల్లి: గొర్రెలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే శంకర్‌నాయక్

దంతాలపల్లి: ప్రభుత్వం ఇచ్చిన సబ్సిడీ గొర్రెలు అమ్మితే పీడీ యాక్ట్ కేసులు పెట్టి ఏడు సంవత్సరాలు జైలుకు పంపుతామని ఎమ్మెల్యే శంకర్‌నాయక్ అన్నారు. మండలంలోని బొడ్లాడ గ్రామంలో ఎమ్మెల్యే మంగళవారం సబ్సిడీ గొర్రెలను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మేకపోతుల శ్రీనివాస్‌రెడ్డి, మండల అధ్యక్షుడు వెంకటరెడ్డి, జిల్లా రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ బాలాజీనాయక్, కాసం లక్ష్మారెడ్డి, విజయ్ యాదవ్, మధుసుదన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

మహబూబాబాద్: సమస్యలను తన దృష్టికి తీసుకొస్తే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. మానుకోట మున్సిపాలిటీ పరిధిలోని 15,16 వార్డుల్లో మంగళవారం ఎమ్మెల్యే పర్యటించి ప్రజలతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి, వైస్ చైర్మన్ మహ్మద్ ఫరీద్, కమిషనర్ ప్రసన్నరాణి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చిట్యాల జనార్దన్, ఏఈ సురేష్, అధికారులు పాల్గొన్నారు.

అన్నివర్గాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

కేసముద్రం: అన్నివర్గాల ప్రజల అభివృద్ధే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పాటుపడుతుందని ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. మంగళవారం మండలంలోని తాళ్లపూసపల్లిలో లబ్ధిదారులకు గొర్రెల యూనిట్లను పంపిణీ చేశారు.గొర్రెల యూనిట్లు పొందినవారు, రీసైక్లింగ్‌కి పాల్పడితే చట్టపరంగా చర్యలు ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రావుల శ్రీనాథ్‌రెడ్డి, సర్పంచ్ రావుల విజితరవిచందర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రావుల నవీన్‌రెడ్డి, మండల అధ్యక్షుడు నజీర్‌అహ్మద్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ పాల్గొన్నారు.

రైతుల గురించి మాట్లాడే అర్హత లేదు



మాట్లాడుతున్న బుర్రి శ్రీరాములు

నెహ్రూసెంటర్: రైతుల గురించి మాట్లాడే అర్హత బీజేపీకి లేదని, రైతుల్ని మోసం చేయడానికే బీజేపీ ఖమ్మంలో సభ ఏర్పాటు చేసిందని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బుర్రి శ్రీరాములు విమర్శించారు. జిల్లా కేంద్రంలోని కార్యాలయంలో సంఘ సమావేశంలో మంగళవారం ఆయన మాట్లాడారు. వ్యవసాయ రంగాన్ని కార్పోరేట్ శక్తులకు అప్పగించేందుకు కేంద్రం అన్ని ప్రయత్నాలు చేస్తూ, మరోపక్క రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తామని చెప్పడం హాస్యాస్పదమన్నారు. ఢిల్లీలో రైతులపై అక్రమంగా పెట్టిన కేసులను ఎత్తివేయాలని, రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. బీజేపీ రైతు వ్యతిరేక విధానాలపై సంఘం ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. సమావేశంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గునిగంటి రాజన్న, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అల్వాల వీరయ్య, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు, నల్లపు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

బస్సు సౌకర్యం కల్పించాలని వినతి

నెహ్రూసెంటర్/కేసముద్రం: కేసముద్రం మండల శివారులోని కల్వల మోడల్ పాఠశాలకు ఆర్టీసీ బస్సు నడపాలని ఆమ్ ఆద్మీ పార్టీ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు గుగులోత్ శరత్ అన్నారు. ఆర్టీసీ డిపో సూపరింటెండెంట్‌కు మంగళవారం సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శరత్ మాట్లాడుతూ.. పాఠశాలకు సుమారు 300 మంది విద్యార్థులు ప్రైవేట్ వాహనాల్లో వస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు నల్లకుంట రాజేందర్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

రెండో లైన్ నిర్మాణానికి నిధులు మంజూరు

డోర్నకల్: డోర్నకల్–భద్రాచలం రోడ్డు మార్గంలో రెండో లైన్ నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని డీఆర్‌యూసీసీ మాజీ సభ్యులు మైనుపాషా తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ. 55 కిలోమీటర్ల రెండో లైన్ నిర్మాణం కోసం రూ.771కోట్ల నిధులు మంజూరయ్యాయని తెలిపారు.

నేడు ఎమ్మెల్యే రాక

గార్ల: గార్లలోని రైతు వేదిక భవనంలో నేడు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ బీసీబంధు, కల్యాణలక్ష్మి, షాదీముబారక్, సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేయనున్నట్లు బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్‌నాయక్ మంగళవారం తెలిపారు.

జాతీయ క్రీడా దినోత్సవం



మహబూబాబాద్ అర్బన్: ధ్యాన్‌చంద్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న అధ్యాపకులు



కేసముద్రం: క్రీడాకారుడికి సన్మానం చేస్తున్న ఉపాధ్యాయులు



డోర్నకల్: విద్యార్థులకు సర్టిఫికెట్లు అందిస్తున్న ఉపాధ్యాయులు



కొత్తగూడ: ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు



చిన్నగూడూరు: జయ్యారం ఉన్నత పాఠశాలలో..



పెద్దవంగర: అవుతాపురంలో..

హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకొని మంగళవారం జాతీయ క్రీడా దినోత్సవాన్ని పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు. ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులకు పోటీలు నిర్వహించి సర్టిఫికెట్లు అందించారు. - సాక్షి నెట్‌వర్క్

గెలుపు గుర్రాలకే అవకాశమివ్వాలి



మాట్లాడుతున్న తిరుపతిరెడ్డి

తొర్రూరు: పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ గెలుపు ఖాయమని, అధిష్టానం గెలుపు గుర్రాలకు టికెట్లు ఇవ్వాలని కాంగ్రెస్ ఎన్నారై సెల్ కన్వీనర్ ఎర్రంరెడ్డి తిరుపతిరెడ్డి అన్నారు. మంగళవారం డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనంలో ఆయన మాట్లాడుతూ.. పాలకుర్తిలో నియోజకవర్గంతో తనకు అవినాభావ సంబంధం ఉందని, ఇక్కడి ప్రజల కష్టాలు తనకు తెలుసునన్నారు. అధిష్టానం టికెట్ కేటాయిస్తే పాలకుర్తి కాంగ్రెస్ కార్యకర్తలకు విజయం రుచి చూపుతానన్నారు. కాగా తిరుపతిరెడ్డి మాట్లాడుతుండగా ఝాన్సీరెడ్డి మద్దతుదారులు ఆయనకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తిరుపతిరెడ్డి ఎర్రబెల్లి కోవర్ట్ అంటూ లోపలికి దూసుకొచ్చే యత్నం చేశారు. దాంతో అక్కడికి పోలీసులు చేరుకుని మద్దతుదారులను చెదరగొట్టారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు ప్రదీప్‌రెడ్డి, గడ్డం యాకసోమయ్య, ఇస్లావత్ రవి పాల్గొన్నారు.

'దళితబంధు' అర్హులకు ఇవ్వాలని నిరసన



నిరసన తెలుపుతున్న నాయకులు

కురవి: మండల కేంద్రంలో మంజూరైన దళితబంధు పథకాన్ని అర్హులైన ఎస్సీలకు ఇవ్వాలని మాలమహానాడు ఆధ్వర్యంలో మంగళవారం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. కురవిలోని రెండు ఎస్సీ కాలనీల్లోని మాల సామాజికవర్గానికి చెందిన ఎస్సీలు స్థానిక జీపీ ఈఓ, సర్పంచ్, ఎంపీడీఓలకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో తెలంగాణ మాలమహానాడు మండల అధ్యక్షుడు కామిండ్ల వీరన్న, నాయకులు వెంకటేశ్వర్లు, శంకర్, కృష్ణ, ఉపేందర్, ఆనందం, వీరభద్రం, వీరన్న పాల్గొన్నారు.

కళాశాల ఏర్పాటుకు ఉద్యమం



దీక్షలో పాల్గొన్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

డోర్నకల్: డోర్నకల్‌లో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు కోసం ఉద్యమం తీవ్రం చేస్తామని ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి మాళోత్ శాంతకుమార్ తెలిపారు. డోర్నకల్‌లో ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక గాంధీ సెంటర్‌లో ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో మంగళవారం చేపట్టిన ఒక రోజు నిరాహార దీక్షను శాంతకుమార్ ప్రారంభించారు. కార్యక్రమంలో దీక్ష కన్వీనర్ సూర్యప్రకాష్, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మధు, సాయికుమార్ పాల్గొన్నారు. దీక్షకు కాంగ్రెస్ నాయకులు సుమేర్‌చంద్ జైన్, తారాచంద్, హరికృష్ణ సంఘీభావం తెలిపారు.

బీజేపీ టికెట్ సీతయ్యకు ప్రకటించాలి



మాట్లాడుతున్న నేతాజీ

మహబూబాబాద్ అర్బన్/నెల్లికుదురు: మానుకోట బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా యాప సీతయ్య ప్రకటించి టికెట్ ఇవ్వాలని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కన్వీనర్ కాలేరు నేతాజీ కోరారు. జిల్లా కేంద్రంలోని మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సీతయ్య 1994 నుంచి బీజేపీలో కొనసాగుతూ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుతూ అనేక కార్యక్రమాలు నిర్వహించాడన్నారు. 2018 అసెంబ్లీ 2019లో పార్లమెంటు టికెట్ ఆశించినప్పటికి రాలేదన్నారు. నిరంతరం పార్టీ అభ్యున్నతిని కోసం పాటుపడుతున్న సీతయ్యకు పార్టీ టికెట్ కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు ఐలి రాము, తుమ్మలపల్లి గణేష్, దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు జినుక రామ్మూర్తి, మారగాని రాజు, నరేష్, శేఖర్, రవీందర్, సురేష్, రాజు, మహేష్ పాల్గొన్నారు.

దళితులు ఆత్మగౌరవంతో జీవించాలి

మరిపెడ రూరల్: వెనుకబడి ఉన్న దళితులు సమాజంలో ఆత్మగౌరవంతో జీవించాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ అన్నారు. మంగళవారం మరిపెడ మండలం వీరారం, ఉల్లెపల్లి తదితర గ్రామాల్లోని దళిత కాలనీలో చైర్మన్ నవీన్ పర్యటించారు. అనంతరం ఆయా గ్రామాల్లో దళిత బంధువుపై అవగాన కల్పించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గుగులోతు వెంకన్న, బీఆర్‌ఎస్ నాయకులు గుగులోతు రాంబాబు, తేజావత్ రవీందర్‌నాయక్, రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యులు కాలునాయక్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు శ్రీనివాస్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు రఘు, సర్పంచులు పద్మహరినాయక్, ప్రభాకర్, జనార్దన్, నారాయణ, మునేష్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

పేకాటరాయుళ్ల అరెస్ట్

గార్ల: మండలంలోని పూమ్యాతండా శివారులో చెట్లకింద పేకాట ఆడుతున్న ఏడుగురు పేకాటరాయుళ్లను అరెస్ట్ చేసినట్లు ఎస్సై బానోత్ వెంకన్న మంగళవారం తెలిపారు. వీరిలో ఐదుగురు పట్టుబడగా, ఇద్దరు పరారైనట్లు పేర్కొన్నారు. వారి వద్ద రూ.3,520 నగదు, 4 సెల్ ఫోన్లు, మూడు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు.

నివాళి

బయ్యారం: మండలంలోని సింగారానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు గంగావత్ వాల్య మృతి పార్టీకి తీరనిలోటు అని భద్రాద్రి జిల్లా పరిషత్ చైర్మన్ కోరం కనకయ్య అన్నారు. మంగళవారం వాల్య మృతదేహంను సందర్శించి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ బిందు, జెడ్పీటీసీ ప్రవీణ్‌నాయక్, సొసైటీ చైర్మన్ మధుకర్‌రెడ్డి, సర్పంచ్ కోటి ఉన్నారు.

పరామర్శ

మహబూబాబాద్ రూరల్: మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని జమాండ్లపల్లి గ్రామానికి చెందిన ప్రొద్దుటూరి కవిత అనారోగ్యంతో మృతి చెందగా ఆమె భౌతికకాయనికి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు డాక్టర్ భూక్య మురళీనాయక్ మంగళవారం పులమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపి, వారికి అండగా ఉంటానని మనోధైర్యం కల్పించారు. కాంగ్రెస్ నాయకులు కొరివి లింగస్వామి, 2వ వార్డు అధ్యక్షుడు చిట్టోజు పాపయ్య, సుదర్శన్ చారి, 3వ వార్డు అధ్యక్షుడు సంకు శరత్, గడిపల్లి రవి, నిమ్మ రామ్మూర్తి, అశోక్, సందీప్, సాయి, రాజయ్య, ఉపేందర్, సొందు, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అర్హులకు ఇళ్లు ఇవ్వాలి

నర్సింహులపేట: అర్హులకు డబుల్ బెడ్రూం ఇళ్లు ఇవ్వాలని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బండపల్లి వెంకటేశ్వర్లు, పీవైఎల్ జిల్లా అధ్యక్షుడు అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం



నెహ్రూసెంటర్: సెకండ్ ఏఎన్‌ఎంలను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను మంగళవారం జిల్లా కేంద్రంలో దహనం చేశారు. ఈసందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బి.అజయ్‌సారధిరెడ్డి, రేషపల్లి నవీన్ మాట్లాడారు. కార్యక్రమంలో పెరుగు కుమార్, వీరవెల్లి రవి, శ్రావణ్, మంద శంకర్, రవి, మహేష్, శ్రీధర్, బాలు పాల్గొన్నారు.

మండల సమాఖ్య పాలకవర్గం ఎన్నిక



మహబూబాబాద్ రూరల్: మహబూబాబాద్ మహాలక్ష్మి మండల సమాఖ్య నూతన పాలకవర్గాన్ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా అనిత, కార్యదర్శిగా గీత, కోశాధికారిగా లలిత, సహాయ కార్యదర్శిగా విజయ, ఉపాధ్యక్షురాళ్ళుగా స్రవంతి, విజయ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమావేశంలో డాక్టర్ సీతామహాలక్ష్మి, ఏపీఎం తిలక్, ఎస్బీఐ ఫీల్డ్ ఆఫీసర్ శివ, శ్రీనిధి ఆర్‌ఎం మధుసుదన్ పాల్గొన్నారు.

పాఠశాలల్లో సమస్యలు పరిష్కరించాలి

కేసముద్రం: ప్రగతి భవన్ నిర్మించడానికి ఉన్న శ్రద్ధ ప్రభుత్వ పాఠశాలల్లో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించడానికి లేదా అని పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నేతకాని రాకేష్, కాకతీయ యూనివర్సిటీ కార్యదర్శి కామగోనేని శ్రావణ్ కేసీఆర్ ప్రభుత్వంపై మండిపడ్డారు. మంగళవారం మండలంలోని కల్వల జెడ్పీఎస్‌ఎస్‌ను సందర్శించారు. పాఠశాలలో తాగునీటి సౌకర్యం లేక విద్యార్థులు ఇంటివద్ద నుంచి బాటిళ్లలో తాగునీరు తీసుకొస్తున్నారని, వంటశాలలు లేక చెట్ల కిందే వంట చేయాల్సివస్తుందన్నారు. ప్రభుత్వం స్పందించి పాఠశాలలో సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అరుణ్, వంశీ, అభిరామ్, ఉపేందర్ పాల్గొన్నారు.

మానవ అక్రమ రవాణాను అరికట్టాలి



మరిపెడ రూరల్: మానవ అక్రమ రవాణాను అరికట్టడానికి ముందుగా ప్రజలను చైతన్య పర్చాలని తద్వారా మార్పు సాధ్యమని ప్రజ్వల సంస్థ సీనియర్ కోఆర్డినేటర్ చంద్రయ్య అన్నారు. మరిపెడ మండలం లచ్చతండా గ్రామ పంచాయతీ పరిధిలోని రైతు వేదికలో ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ హైదరాబాద్, మహిళా శిశు సంక్షేమ శాఖ మరిపెడ ప్రాజెక్టు ఆధ్వర్యంలో మానవ అక్రమ రవాణాపై అంగన్‌వాడీ టీచర్లకు రెండో రోజు మంగళవారం శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి చంద్రయ్య హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో సీడీపీఓ శిరీష, నిర్వాహకులు శ్రీకాంత్, శ్రావ్య, అంగన్‌వాడీ సూపర్ వైజర్లు రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

వైద్యశిబిరం



మహబూబాబాద్ రూరల్: జిల్లా కేంద్రంలోని ఎల్బీజీ నగర్ జీసస్ క్రైస్ట్ గాస్పెల్ మినిస్ట్రీస్ (జేసీజీఎం) చర్చి ఆవరణలో బిషప్ మల్లెపాక తిమోతి ఆధ్వర్యంలో, ఆశ్రయం హండ్ ఆఫ్ హోప్ వారి సహకారంతో మంగళవారం మెగా వైద్యశిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా పేదలకు వైద్యపరీక్షలు చేశారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్ వేమూరి దయాకర్, క్యాంపు ఇన్ చార్జ్ జంగా జయరాజు పాల్గొన్నారు.

సీఐటీయూ ఆధ్వర్యంలో..

మరిపెడ రూరల్: మరిపెడ మండలం ఎడ్జెర్ల గ్రామ పంచాయతీ కార్యాలయంలో సీఐటీయూ ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంపు మంగళవారం నిర్వహించారు. భవన నిర్మాణ కార్మికులు, కల్లుగీత కార్మికులు ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో డాక్టర్ ఉపేందర్, నాయకులు ఉప్పలయ్య, రాంబాబు, సర్పంచ్ చిత్తలూరి అనూషవెంకన్న పాల్గొన్నారు.